# కేంద్ర ప్రభుత్వం విద్వేష రాజకీయాలకు తెరలేపింది

■ మల్లెపల్లి ప్రభాకర్

సదస్సులో మాట్లాడుతున్న ప్రభాకర్

చిక్కడపల్లి, జనవరి19 : కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాల నుంచి ప్రజలను దృష్టి మళ్లించేందుకు మతతత్వ, విద్వేష రాజకీయ చర్యలకు తెర లేపిందని సీపీఐ(ఎం.ఎల్.) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హిందుత్వ పేరుతో బీజేపీ ప్రధాని మోదీ అనుసరిస్తున్న మతతత్వ కార్పొరేటర్ రాజకీయాలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. బీజేపీ మనువాద బ్రహ్మణీయ సంఘ్ పరివార్ శక్తులు హిందుత్వ పేరుతో గడప గడపకు జై శ్రీరామ్ అంటూ అక్షింతలు పంపిణీ చేస్తూ రెచ్చగొడుతున్నాయాని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పార్టీ అధికార ప్రతినిధి బుద్ధ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషలిస్ట్ జస్టీస్ జేఏసీ నాయకుడు జనార్దన్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ పాషా, పార్టీ నాయకులు రాజన్న, షేక్ షావలి, నకిరేకంటి చిట్టిబాబు, మహ్మద్ రషీద్, పద్మ, ప్రసాద్, సుధాకర్, సంతోష్ నాయక్, రాము పాల్గొన్నారు.

**ప్రజల జీవనోపాధిపై దాడులు..**

ప్రజల జీవనోపాధిపై మోదీ ప్రభుత్వం అనాగరిక దాడులు చేస్తున్నదని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా నిర్వహించే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలనీ కోరుతూ శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హైదరాబాద్ జిల్లా కార్మిక, ఉద్యోగ, కిసాన్ మోర్చా సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించారు. కార్యచరణ కమిటీ నాయకులు నరసింహ, ఎం. వెంకటేశ్, అనురాధ, అంజాద్, ఆర్.జనార్దన్, ప్రవీణ్, భారత్ హాజరయ్యారు. కార్మికులు పోరాడి తెచ్చుకున్న 44 చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు ఈ సదస్సులు ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు కమతం యాదగిరి, ఎస్.కుమార్, శివ బాబు, కె.శ్రీనివాస్, అరుణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఆలయ పూజారులకు గౌరవ వేతనాల అందజేత

ప్రతి నెల తన సొంత ఖర్చుతో పేద పూజారులకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గౌరవ వేతనం అందిస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో ఐదుగురు పూజారులకు రూ.5వేల చొప్పున మొత్తం రూ.55 వేల నగదును ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అందజేశారు.

– గోల్నాక, జనవరి 18

## ఎగ్జిబిషన్‌కు.. రండి

ఎగ్జిబిషన్‌లో హెల్త్ స్టాల్‌ను సందర్శించాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహాను కోరుతున్న ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి హన్మంతరావు

అబిడ్స్, జనవరి 19 : ఎగ్జిబిషన్‌ను సందర్శించాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహాను కలిసి శుక్రవారం ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి బి. హన్మంత్‌రావు, సీనియర్ సభ్యులు డాక్టర్ వంశీ తిలక్, సొసైటీ మెడికల్, హెల్త్ సబ్ కమిటీ సలహాదారుడు డాక్టర్ శ్రీనివాస్, కన్వీనర్ డాక్టర్ సంజీవ్ కుమార్, యశోద దవాఖాన వైద్యులు డాక్టర్ లింగయ్య, డాక్టర్ పవన్ కోరారు. 23న సాయంత్రం 6 గంటలకు ఎగ్జిబిషన్ హెల్త్ సెంటర్‌ను వైద్య శాఖ అధికారులతో కలిసి సందర్శించనున్నట్లు తెలిపారు. ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతియేటా యశోద దవాఖాన వారి సహకారంతో నుమాయిష్ సందర్భంగా 46 రోజుల పాటు హెల్త్ సంటర్ నిర్వహిస్తూ సందర్శకులకు, స్టాల్స్ నిర్వాహకులకు సేవలు అందిస్తున్నందుకు అభినందించారు. సాయంత్రం 6 నుంచి 9 గంటల వరకు ఈ కేంద్రంలో అన్ని రకాల వైద్య చికిత్సలు, పరీక్షలు జరుపడం జరుగుతుందని కన్వీనర్ డాక్టర్ సంజీవ్ కుమార్ తెలిపారు.

## మైనార్టీ గురుకులాల్లో అడ్మిషన్లు

కాచిగూడ / చార్మినార్, జనవరి 19 : నందనవనంలోని మైనార్టీ గురుకుల పాఠశాల, జూబ్లీహిల్స్‌లోని బాలురు -1 కళాశాల నందు 2024-25 సంవత్సరానికి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ పైళ్ల ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి ఎంపీసీ, బైపీసీ గ్రూప్‌లో ప్రవేశాలకు మైనార్టీ, నాన్ మైనార్టీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 18 వరకు ఆన్‌లైన్‌లో ww w.tm reis telangan a. gov.in లేదా వివరాలకు 7 995057895లో సంప్రదించవచ్చునని విజ్ఞప్తి చేశారు.

**చార్మినార్ పరిధిలో..** బహదూర్‌పుర మండలంలోని మైనార్టీ పాఠశాల, కాలేజీల్లో అడ్మిషన్లు పొందడానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రఫయా షాహీన్ తెలిపారు. తెలంగాణ అల్ప సంఖ్యాకుల గురుకుల పాఠశాల, కాలేజీ -2లో ఈ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. వివరాలకు 79950 57885లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ రఫయా షాహీన్ తెలిపారు.

## 21న ధార్మిక సేవా రత్న పురస్కారాలు ..

తెలుగు యూనివర్సిటీ, జనవరి 19 : నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జనవరి 21న హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్న పలువురిని ధార్మిక సేవారత్న పురస్కారాలతో సన్మానిస్తున్నట్లు ధార్మిక పరివార్ వ్యవస్థాపక కార్యదర్శి బాల శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి జరుగనున్న కార్యక్రమంలో సినీ నటులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

కాచిగూడ, జనవరి 19 :విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని పారిశ్రామికవేత్త డాక్టర్ వర్ల భాను ప్రకాశ్‌రెడ్డి అన్నారు. కాచిగూడ బడ్రుక కళాశాల పీజీ స్ప్లాష్ - 2024 వేడుకల్లో భాగంగా విద్యార్థులు మెగా మేనేజ్‌మెంట్ అండ్ కల్చరర్ మీట్‌ను నిర్వహించారు. కళాశాల చైర్మన్ లక్ష్మీనివాస్ శర్మ, కార్యదర్శి శ్రీశ్రీ కిషన్‌బడ్రుక,రవి బడ్రుక పాల్గొన్నారు.

## వడ్డెరుల సమస్యలు పరిష్కరించాలి

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న సత్యనారాయణ తదితరులు

చిక్కడపల్లి, జనవరి19 : వడ్డెరుల సమస్యలు పరిష్కరించాలని వడ్డెర భవన సముదాయ ట్రస్ట్ తెలంగాణ సభ్యులు శుక్రవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి కోరారు. ట్రస్ట్ చైర్మన్ జెరిపేటి సత్యనారాయణ, వైస్ చైర్మన్ ఎత్తిరి అంతయ్య మాట్లాడుతూ.. సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారని వివరించారు. స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్ జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించినందుకు ట్రస్ట్ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపి జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్లు ఓర్సు కృష్ణయ్య, మక్కల వెంకటేశ్, వంటిపులి శ్రీను, పల్లపులి శ్రీనివాస్,పల్లపు నారాయణ, ముత్యాలు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు గౌరవ వేతనం అందజేయాలి

గోవర్ధన్‌రెడ్డి

కవాడిగూడ, జనవరి 19 : న్యాయవాదులకు గౌరవ వేతనం అందజేయాలని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కవాడిగూడలోని అడ్వకేట్ జేఏసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. తక్షణమే ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. జిల్లా కోర్టులు, క్రింది కోర్టుల్లో పీపీలు, జీపీలు, ఏజీపీలు, స్టాండింగ్ కౌన్సిలర్లుగా సేవలందిస్తున్న న్యాయవాదులకు న్యాయం చేయాలన్నారు.

## సరోజిని దవాఖానలో బాలకృష్ణ సినిమా షూటింగ్

నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నంలోని సరోజినిదేవి కంటి దవాఖానలో శుక్రవారం సినీహీరో నందమూరి బాలకృష్ణ సినిమా షూటింగ్ జరిగింది. ఈ షూటింగ్ సందర్భంగా హీరో బాలకృష్ణతో సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం, ఆర్ఎంఓ డాక్టర్ నజాఫీ బేగం, డాక్టర్లతో కలిసి బాలకృష్ణ ఫొటో దిగారు. – మెహిదీపట్నం, జనవరి 19

## జేపీని కలిసిన ట్రస్మా ప్రతినిధులు

లోక్‌సత్తా వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాశ్ నారాయణను ట్రస్మా ప్రతినిధులు కలిశారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల సంఘం (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షుడు సాధుల మధుసూధన్ నేతృత్వం వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, కోశాధికారి రాఘవేంద్రారెడ్డి, హైదరాబాద్ జిల్లా ప్రెసిడెంట్ ఉమామహేశ్వరరావు, ప్రముఖ విద్యావేత్త కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి, రాజు జేపీకి సమస్యలను వివరించారు. – గోల్నాక, జనవరి 19

## డీసీపీకి అభినందనలు

హైదరాబాద్ ఈస్ట్ జోన్ డీసీపీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి. సాయిశ్రీని శుక్రవారం గోషామహల్ బీఆర్ఎస్ నాయకులు ఎం. ఆనంద్‌కుమార్ గౌడ్ కలిశారు. బొకేతో అందించి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. – అబిడ్స్, జనవరి 19

## విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీయాలి

కేర్ మోడల్ స్కూల్‌లో వివరాలు తెలుసుకుంటున్న మహమ్మద్ రఫి

అంబర్‌పేట, జనవరి 19 : విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీయాలని అటల్ టింకరింగ్ ల్యాబ్ ఢిల్లీ ప్రతినిధి ప్రొఫెసర్ డా.షైక్ మహమ్మద్ రఫి అన్నారు. హైదరాబాద్ తిలక్‌నగర్‌లోని కేర్ మోడల్ హైస్కూల్‌కు అటల్ టింకరింగ్ ల్యాబ్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది ప్రొఫెసర్ డా.షైక్ మహమ్మద్ రఫి, హిమాయత్‌నగర్ జోన్ డిప్యూటీ ఈవో విజయలక్ష్మితో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆవుల పద్మ, డా.ఎ.రాంచందర్‌రావు, ఉపాధ్యాయులు శిరీష, నిర్మల, వెన్నెల, ప్రశాంతి, ప్రార్థన, మాన్సీ, జగదీశ్ పాల్గొన్నారు.

## ■ ఎరుకల సంఘం సమస్యలు పరిష్కరించాలి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో ఎరుకల సంఘం నాయకులు

ముషీరాబాద్/ కవాడిగూడ /మెహిదీపట్నం, జనవరి 19: ఎరుకల సంఘం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం డిప్యూటీ సీ ఎం భట్టి విక్రమార్కను ఆ సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘం అధ్యక్షుడు కృష్ణ, ప్రధానకార్యదర్శి కూ రాకుల కృష్ణ, ఉపాధ్యక్షుడు డి. కృష్ణ పాల్గొన్నారు.

**జామై.. బస్తీ సమస్యలు పరిష్కరించాలి..**

జామై ఉస్మానియా బస్తీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ.. టీపీసీసీ కార్యదర్శి జీఎన్ కేశవ్, జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు పి.బల్వంత్‌రావు, బస్తీ అధ్యక్షుడు సాయిప్రసాద్, ఎల్లన్న, తా లూకా రాజేశ్ శుక్రవారం ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం అందజేశారు.

**అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి..**

రిపబ్లిక్ డే సందర్భంగా బీఆర్ అంబేద్కర్ చిత్ర పటాన్ని జిల్లా కలెక్టర్, మండల కార్యాలయాల్లో ఏర్పాటు చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే విధంగా జీఓ తీసుకురావాలని తెలంగాణ మాల వారియర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జంగా శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బేగంపేటలోని జ్యోతీరావు పూలే ప్రజా భవన్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

## వాసురావుకు రాజస్వర సార్వభౌమ అవార్డు

వాసురావుకు పురస్కారాన్ని అందజేస్తున్న పి.మధుసూదన్‌రావు

ముషీరాబాద్, జనవరి 19: చంద్ర తేజాలయ మ్యూజికల్, సీల్‌వెల్ కార్పొరేషన్ అకాడమీల ఆధ్వర్యంలో శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో సినీ సంగీత దర్శకుడు సాలూరి వాసురావుకు దర్శక రాజస్వర సార్వభౌమ అవార్డు ప్రదానం చేశారు. దూరదర్శన్ మాజీ డైరెక్టర్ పి.మధుసూదన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని వాసురావుకు పురస్కారాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో చంద్రతేజాలయ మ్యూజికల్ అకాడమి అధ్యక్షుడు చంద్రతేజ, విశ్రాంత జడ్జి మధుసూదన్, లంకా లక్ష్మీణారాయణ, లోకం కృష్ణయ్య, మహ్మద్ రఫీ, వీకె దుర్గ, ఎం.శివకుమార్, రమణాచారి, మోహన్‌గాంధీ పాల్గొన్నారు.

## గగన్‌మహల్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

రోడ్డుపై బైఠాయించిన మాజీ కార్పొరేటర్ టి. రవీందర్, బస్తీవాసులు

కవాడిగూడ, జనవరి 19: దోమలగూడ గగన్‌మహల్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని మాజీ కార్పొరేటర్ టి. రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దోమలగూడ గగన్‌మహల్ ప్రధాన రోడ్డు వద్ద ఉన్న జేబీ అపార్ట్‌మెంట్ వద్ద డ్రైనేజీ పైపులైన్ కోసం తవ్విన రోడ్డును పూడ్చివేయకపోవడంతో ప్రయాణికులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని, వెంటనే పూడ్చివేయాలని డిమాండ్ చేస్తూ మాజీ కార్పొరేటర్ రవీందర్‌తో పాటు బస్తీవాసులు ప్ల-కార్డులు చేతబూని రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లబస్తీ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ శ్రీనివాస్ ముదిరాజ్, బి. శివరాజ్, నాయకులు ఎ. ప్రభాకర్ గంగపుత్ర, వై. శ్రీనివాస్‌గౌడ్, బి. రమేశ్, భరద్వాజ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించాలి

మెహిదీపట్నం, జనవరి 19: ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా అధికారులు కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. శుక్రవారం టోలిచౌకి, నానల్‌నగర్ డివిజన్లలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆరు గ్యారంటీలు అందేలా చూడాలని ఎమ్మెల్యేను కోరగా.. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత దరఖాస్తులు పరిశీలించి అర్హులకు పథకాలు అందించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు.

## అభివృద్ధి పనులు చేపడుతున్నాం

మెహిదీపట్నం, జనవరి19 : ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం మల్లేపల్లి డివిజన్ బడీ మసీద్ ప్రాంతంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో పలు అంశాలపై చర్చించి, మౌలిక సౌకర్యాలు కల్పించడానికి అధికారులతో మాట్లాడుతామని ఎమ్మెల్యే అన్నారు.

## టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

నరసింహ రాజు, సీఐ

అబిడ్స్, జనవరి 19 : టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, లేకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అబిడ్స్ సీఐ టి. నరసింహరాజు అన్నారు. రాత్రి 11 : 50 గంటలలోపు మూసివేయాలని, అబిడ్స్ పరిధిలోని కృపా, ఆర్.కె., సంతోష్, రాయల్ టిఫిన్ సెంటర్ల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు శుక్రవారం తెలిపారు. నిర్వాహకులను కోర్టులో హాజరు పరిచామన్నారు. ఇప్పటికే రెండుసార్లు యజమానులతో సమావేశం నిర్వహించామన్నారు.

## నేడు, రేపు కొత్త ఓటరు నమోదు

యాదయ్య

ముషీరాబాద్, జనవరి 19: జీ హెచ్ఎంసీ సర్కిల్-15 ముషీరాబాద్ నియోజకవర్గంలో ఈ నెల 20, 21వ తేదీలతో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శని, ఆదివారాలలో పోలింగ్ బూత్‌లలో కొత్త ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పే ర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సా యంత్రం 5 గంటల వరకు పోలింగ్ బూత్‌లలో అధికారులు, సిబ్బంది అందుబాటు లో ఉంటారని, 18 సంవత్సరాలు నిండిన వారు కొత్త ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జి. శంకర్‌రాజు అన్నారు. అబిడ్స్‌లోని సెయింట్ జార్జ్ గర్ల్స్ జూనియర్ కళాశాలలో శుక్రవారం అవగాహ న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం భద్రతా వారోత్సవాల సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జార్జ్ గర్ల్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె. కరోల్ పాల్, కాలేజి సిబ్బంది పాల్గొన్నారు.

– అబిడ్స్, జనవరి 19

కాలానికి అనుగుణంగా మహిళలు రాణించాలని వీ అండ్ షీ అధ్యక్షురాలు శ్రావ్యారెడ్డి అన్నారు. తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయంలో టీఎంవో సోషియాలజీ విభాగం, ఆయిస్టర్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ' మహిళలు, పిల్లలు హక్కులు సాధికారత' పై అవగాహన సదస్సు నిర్వహించారు. – సుల్తాన్‌బజార్,జనవరి 19

## ఎంపీహెచ్ఏలకు పదోన్నతులు కల్పించాలి..

20 ఏండ్ల నుంచి ఎంపీహెచ్ఏ ఫిమేల్‌గా పని చేస్తున్న వారికి పదోన్నతులు కల్పించాలని తెలంగాణ వైద్య ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం హెచ్-1 యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవా రం కోఠిలోని డీహెచ్ కార్యాలయంలో డీహెచ్ డాక్టర్ రవీందర్‌నాయక్‌ను కలిసి ఎంపీహెచ్ఏ ఫిమేల్ నుంచి ఎంపీహెచ్ఎస్ ఫిమేల్‌గా పదోన్నతులు కల్పించాలని కోరారు. – సుల్తాన్‌బజార్,జనవరి 19

## 21 నుంచి ప్రత్యాంగిరా మహాయాగం

ఎన్టీఆర్ స్టేడియంలో షెడ్లను పరిశీలిస్తున్న నిర్వాహకులు

కవాడిగూడ, జనవరి 19 : ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 21 నుంచి 28 వరకు కుర్తాళం శంకరాచార్యులు పరమహంస పరివ్రాజకాచార్యులు జగద్గురు సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి 88వ అవతరణోత్సవం సందర్భంగా శ్రీ సిద్దేశ్వర పీఠం కుర్తాళం ఆధ్వర్యంలో దేశంలోనే తొలిసారి 108 హోమ గుండాలతో 25 వేల కిలోల ఎండు మిరపకాయలతో కోటి ప్రత్యాంగిరా మహాయాగాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పీఠం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మోచెర్ల శశిభూషన్, ధర్మాధికారి వల్లూరు శివకోటేశ్వర రాజు, కో-ఆర్డినేటర్ ముని మల్లె శ్రీనివాస్, పీఠ పురోహితులు మాచవోలు రమేశ్ శర్మ తెలిపారు. శుక్రవారం యాగ ఏర్పాట్లను వారు పరిశీలించి వారు మాట్లాడుతూ.. మొదటి పదివేల మంది భక్తులకు ప్రతి రోజు వివిధ దేవతల రూపు, కాసు, రుద్రాక్షలను ఉచిత ప్రసాదంగా అందజేస్తామని తెలిపారు.

## నుమాయిష్‌కు 210మంది సిబ్బందితో బందోబస్తు

ఎన్. శంకర్, బేగంబజార్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్

అబిడ్స్, జనవరి 19 : నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను సందర్శించేందుకు వచ్చే వారికి ఇబ్బందులు కలుగకుండా భద్రత ఏర్పాట్లను చేపడుతున్నట్లు బేగంబజార్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్. శంకర్ తెలిపారు. శుక్రవారం ఎగ్జిబిషన్ మైదానంలో పర్యటించి ఔట్‌పోస్టులో సిబ్బందితో సమావేశమయ్యారు. ఇన్‌స్పెక్టర్ ఎన్. శంకర్ మాట్లాడుతూ.. సందర్శకుల భద్రతకు గానుమొత్తం 210 మంది సిబ్బందితో ప్రతినిత్యం బందోబస్తు చేపడుతున్నట్లు వివరించారు. నలుగురు సీఐలు, 11మంది ఎస్సైలు, సిబ్బంది అందుబాటులో ఉన్నారన్నారు. మైదానాన్ని మూడు సెక్టార్లుగా విభజించి ఒక్కో సెక్టార్‌కు ఒక సీఐని ఇన్‌చార్జిగా నియమించామని తెలిపారు. పోలీస్ స్టాల్‌ను సందర్శించి ప్రజలకు చేపడుతున్న పలు విషయాలపై అవగాహన పొందాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీ సీతారాముల కల్యాణం..

22న అయోధ్యలో శ్రీ రాముడి ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకొని శుక్రవారం లతా మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాళ్ల గడ్డలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్‌పర్సన్ మాధవీలత పాల్గొని పూజలు చేశారు. అనంతరం కర సేవకులను సన్మానించారు. – కార్వాన్, జనవరి 19

## పోస్టర్ ఆవిష్కరణ

తల్లిదండ్రుల పేరు మీద లక్ష్మీజనార్దన్ రెడ్డి ఎడ్యుకేషన్ సేవా సమితి ద్వారా సహాయం అందిస్తానని ఉపాధ్యాయుడు ఎలుగుమెట్ల నాగిరెడ్డి తెలిపారు. శు క్రవారం హైదరాబాద్‌లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా సేవా సమితి పోస్టర్‌ను తన సహచరులతో కలిసి విడుదల చేశారు. – అబిడ్స్, జనవరి 19

## టీఎన్జీవో సన్నాహక సమావేశం

సుల్తాన్‌బజార్, జనవరి 19 :టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ డైరీ, క్యాలెండర్ 2024 ఆవిష్కరణ సన్నాహక సమావేశాన్ని శుక్రవారం గన్‌ఫౌండ్రీలోని డీఈవో కార్యాలయంలో నిర్వహించారు. టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు ముజీబ్ హుస్సేనీ ముఖ్య అతిథిగా విచ్చేశారు.

## వ్యక్తి అదృశ్యం

రామకృష్ణశర్మ

అంబర్‌పేట, జనవరి 19 : ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన నల్లకుంట పీఎస్ పరిధిలో జరిగింది. ఎస్సై కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. న్యూ నల్లకుంట శ్రీ గణేష నిలయంలో శ్రీహరిహరనాథ శర్మ తన సోదరుడు ఎస్వీ రామకృష్ణశర్మతో ఉంటున్నాడు. 12న రామకృష్ణశర్మ ఇంట్లో వారందరికీ సినిమాకు వెళ్తున్నానని చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పెళ్లికి నిరాకరించడంతో..

కాచిగూడ, జనవరి 19 : ప్రేమించిన యువతి పెళ్లికి నిరాకరించడంతో ఓ యువకుడు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. బాగ్‌అంబర్‌పేటకు చెందిన బాచుపాక రమణ(16) కొన్నేండ్లుగా అదే ప్రాంతానికి చెందిన యువతిని ప్రేమిస్తున్నాడు. ఇటీవల అమ్మాయి పెళ్లికి నిరాకరించింది. మనస్తాపం చెందిన రమణ గురువారం రాత్రి విద్యానగర్ - జామై ఉ